AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు,
నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042


# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపు టి : 02, సంచిక : 231 కర్నూలు : చీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 31 ఆగష్టు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

అక్కదేవతల సన్నిధి



## వైసీపీకి మరో బిగ్ షాక్..

### ఇద్దరు ఎమ్మెల్సీల రాజీనామా..?



## గర్ల్స్ హాస్టల్‌లో హిడెన్ సీసీ కెమెరాలు..?

## బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు

కృష్ణా జిల్లా (అఖండ భూమి)



## నేడు కర్నూలు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన



కర్నూలు:(అఖండ భూమి)
సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన ఖరారైంది.రేపుజిల్లాలోని పత్తికొండ మండలం, పుచ్చకాయలమడ గ్రామంలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్ ఐపీఎస్ శుక్రవారం ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు బందోబస్తు, తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయాలని తెలిపారు. విధులు

## వన మహోత్సవంలో కోటి మొక్కలు నాటాలి

### సీఎం చంద్రబాబు- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



## టీటీడీ బోర్డు లాగా యాదాద్రి టెంపుల్ బోర్డు : సీఎం రేవంత్

తెలంగాణ (అఖండ భూమి)
శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న పనులు, మిగిలిపోయిన పెండింగ్ పనుల వివరాలు వెంటనే తనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. స్వామివారి ప్రధాన



## 'గుడ్లవల్లేరు' ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్

కృష్ణాజిల్లా (అఖండ భూమి)
కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై స్వయంగా సమీక్షిస్తున్న సీఎం..
అక్కడ జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, ఎస్పీని అడిగి తెలుసుకుంటున్నారు. ఘటనా విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన కాలేజీకి వెళ్లాలని జిల్లా



## హైదరాబాద్‌లో మరో జూపార్క్.. అధికారులకు కీలక ఆదేశాలు



హైదరాబాద్ (అఖండ భూమి)
విశ్వనగరంగా రూపుదిద్దుకున్న హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా భాగ్యనగరంలో బెస్ట్ పాలసీలను అమలు చేసేందుకు అడుగులు వేస్తోంది. స్పీడ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో తాజాగా సమీక్ష నిర్వహించారు. ఇందుకోసం ఇతర రాష్ట్రాల్లో కొనసాగుతున్న మంచి పాలసీలను అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. అలాగే హైదరాబాద్ శివారు ప్రాంతంలో మరో జూపార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అంతేకాదు టూరిజం అభివృద్ధికి కొత్త పాలసీ రూపొందించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## జగన్ నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులకు గండ్లు'..మంత్రి నిమ్మల

నర్సాపురం (అఖండ భూమి)
రాష్ట్రంలోని చింతలపూడి ఎత్తిపోతల పథకం గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఆగిపోయిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.



అయితే నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువలు, చింతలపూడి ఎత్తిపోతల పథకాలపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో గత ప్రభుత్వం పై మంత్రి విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైనట్లు మంత్రి నిమ్మల చెప్పారు. వరదల సమయంలో 90 రోజుల పాటు 53 టీఎంసీల నీటిని ఎత్తిపోసేలా గత టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కృష్ణా నదికి వరద పోటెత్తడంతో సాగర్ కుడి కాలువ ఆయకట్టుకు 15 రోజుల ముందుగానే సాగునీరు విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇరిగేషన్

## గుడ్లవల్లేరు ఘటన పై స్పందించిన మాజీ సీఎం జగన్



కృష్ణా జిల్లా(అఖండ భూమి)
రాష్ట్రంలోని కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినుల బాత్‌రూమ్‌లో రహస్య కెమారాల ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటన పై విద్యార్థినులు తీవ్ర ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో తాజాగా గుడ్లవల్లేరు ఘటనపై వైసీపీ చీఫ్, మాజీ సీఎం జగన్ స్పందించారు. ఈ ఘటన పై వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఏపీలో ఫీజు రియంబర్స్‌మెంట్‌పై మంత్రి లోకేష్ కీలక నిర్ణయం

అమరావతి (అఖండ భూమి)
ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు అన్ని శాఖలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం గురించి తాజాగా కీలక అప్‌డేట్ వెల్లడించారు. వచ్చే నెల 11వ తేదీన సీఎం చంద్రబాబు సమక్షంలో ఫీజ్ రీయంబర్స్‌మెంట్



# వన మహోత్సవంలో కోటి మొక్కలు నాటాలి

విజయవాడ(**అఖండ భూమి**)

విజయవాడలో నేడు(శుక్రవారం) వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ వన మహోత్సవానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. మొదటగా ఈ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించాలని అనుకున్నారు. కానీ అక్కడ భారీ వర్షం పడటం వల్ల ఆ కార్యక్రమాన్ని రద్దు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా విజయవాడలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా ప్రారంభించారు. పార్కులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేప, రావి మొక్కలను నాటారు, వాటికి నీరు కూడా పోయడం జరిగింది.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..వన మహోత్సవంలో కోటి మొక్కలు నాటాలి అని పిలుపునిచ్చారు. చెట్లు నరకడం తేలిక..పెంచడమే కష్టం అని పేర్కొన్నారు. పచ్చదనం పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉంది అన్నారు. భావితరాల కోసం అందరూ మొక్కలు నాటాలి అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది మొక్కల నాటే కార్యక్రమంపై ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దగ్గర ఉన్న ఫారెస్ట్, నరేగాశాఖల్లో డబ్బులకు కొదవ లేదని తెలిపారు.

అనుకున్న సమయంలోనే లక్ష్యాలను పవన్ సాధిస్తారని చెప్పారు. అమరావతి రాజధానిలో 51శాతం గ్రీన్ కవర్ ఉందని, గత ప్రభుత్వం ఎర్రచందనం స్మగ్లర్లను ప్రోత్సహించిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎన్నికల్లో స్మగ్లర్లకు టికెట్ ఇచ్చిందని విమర్శించారు. రుషికొండ కొట్టేసి రూ.500 కోట్లతో వైసీపీ నాయకులు ప్యాలెస్ కట్టారని గుర్తు చేశారు. కానీ పవన్ కల్యాణ్ అలాంటి పనులు చేయరని, ఎవరైనా కొండలు ఆక్రమిస్తే తాట తీస్తారని చెప్పారు. పిల్లల భవిష్యత్తే ధ్యేయంగా పని చేస్తున్నామని, ఈ సంవత్సరం కోటి మొక్కలను నాటుబోతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.. గత ప్రభుత్వం ఎర్రచందనం స్మగ్లర్లను ప్రోత్సహించిందని మండిపడ్డారు. ఎన్నికల్లో స్మగ్లర్లకు టికెట్ ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ తమ ప్రభుత్వం స్మగ్లర్లపై సీరియస్ యాక్షన్ తీసుకుంటుందన్నారు. మంగళగిరి ఎయిమ్స్ సమీపంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఎకో పార్క్‌లో మొక్కలు నాటారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎర్రచందనం స్మగ్లింగ్‌పై చంద్రబాబు స్పందించారు

# టీటీడీ బోర్డు లాగా
## యాదాద్రి టెంపుల్ బోర్డు : సీఎం రేవంత్

ఆలయ గోపురానికి బంగారు తాపడం పనులు వెంటనే మొదలు పెట్టాలని సూచించారు. టీటీడీ తరహాలో యాదాద్రి టెంపుల్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే యాదగిరిగుట్టను టూరిస్ట్ ప్రదేశంగా మార్చేందుకు ఇంకా ఏమి చేయవచ్చునో అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. ఎలాంటి అవినీతి, అక్రమాలు జరగకుండా ఆలయ పనులు, వివిధ కార్యక్రమాలు జరపాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆలయ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఇతర ఉన్నతాధికారులతో పాటు, ఆలయ అధికారులు పాల్గొన్నారు

## వైసీపీకి మరో బిగ్ షాక్..
### ఇద్దరు ఎమ్మెల్సీల రాజీనామా..?

అమరావతి (**అఖండ భూమి**)

ఏపీలో వైసీపీకి గడ్డు కాలం నడుస్తోంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఘోరంగా ఓడిపోవడం ఆ పార్టీ నాయకులు, కేడర్‌లో నిస్తేజం నిండుకుంది.

ఈ క్రమంలోనే మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సైతం ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా పార్టీకి మరో ఇద్దరు ఎమ్మెల్సీలు గుడ్‌బై చెప్పబోతున్నారు. అందులో కల్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ ఉన్నారు. ఈ మేరకు తమ రాజీనామాను మరికొద్దిసేపట్లోనే మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజుకు అందజేయబోతున్నారు. కాగా గురువారం పార్టీకి ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రాజీనామా చేయగా.. ఆ వెనువెంటనే ఇద్దరు ఎమ్మెల్సీలు వైసీపీ నుంచి వైదొలుగుతుండటంతో ప్రస్తుతం వైసీపీ నాయకుల్లో అసలు ఏం జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొంది.

## గర్ల్స్ హాస్టల్‌లో హిడెన్ సీసీ కెమెరాలు..?
# బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ గర్ల్స్ హాస్టల్‌లో హిడెన్ సీసీ కెమెరాలు పెట్టారని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనా వారం కిందటే వెలుగులోకి వచ్చినా నిర్వాహకులు పట్టించుకోవడం లేదని కళాశాల యాజమాన్యంపై మండిపడుతున్నారు.

తాజాగా ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో అర్ధరాత్రి విద్యార్థినుల ఆందోళనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నానని తెలిపారు. హిడెన్ కెమెరాల ఆరోపణలపై విచారణకు ఆదేశించానని వెల్లడించారు. విచారణలో తప్పు చేశారని తేలితే దోషులు, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇటువంటి ఘటనలు కాలేజీల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చానని అన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్, వేధింపులు లేకుండా యాజమాన్యాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని చూచించారు. ఈ అంశం ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారణకు ఆదేశించారు. హాస్టల్ లో రహస్య కెమెరాలు ఉన్నాయనే విద్యార్థినుల ఆందోళనపై విచారణ జరపాలని ఆదేశించారు. తక్షణమే జిల్లా మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ లను ఘటనా స్థలానికి వెళ్లాలని ముఖ్యమంత్రి తెలిపారు.

## నేడు కర్నూలు జిల్లాలో సీఎం చంద్రబాబు

నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎయిర్ పోర్టు, ఇంటెలిజెన్స్ అధికారులు, డీఎస్పీలు జె. బాబు ప్రసాద్, కృష్ణమోహన్, శ్రీనివాస రావు, సీఐలు ప్రసాద్, చంద్రబాబు నాయుడు, ఎస్సైలు మల్లికార్జున, సునీల్ పాల్గొన్నారు.

# 'గుడ్లవల్లేరు' ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్

అధికారులు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలను ఆదేశించారు. ఈ కేసులో జరుగుతున్న విచారణను ప్రతి 3 గంటలకు ఒకసారి తనకు నివేదించాలని సూచించారు. నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని స్పష్టం చేశారు.

మన వాళ్ళకు కష్టం వస్తే ఎలా స్పందిస్తారో.. అంతే వేగంగా విచారణ జరిపి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా ఉదయం నుండి విద్యార్థినిలు కాలేజీ ఆవరణలో ధర్నా చేస్తున్నారు.

## జగన్ నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులకు గండ్లు' ..మంత్రి నిమ్మల

అధికారులతో సమీక్షలో ఆయన మాట్లాడుతూ..'జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులకు గండ్లు పడుతున్నాయి. చింతలపూడి పథకాన్ని పట్టించుకోలేదు. ఇది పూర్తయితే ప.గో, కృష్ణా జిల్లాల్లోని 4.80లక్షల ఎకరాలకు సాగునీరు, 26 లక్షల మందికి తాగునీరు అందుతుంది' అని చెప్పారు.

## గుడ్లవల్లేరు ఘటన పై స్పందించిన మాజీ సీఎం జగన్

ఈ 3 నెలల్లో విద్యావ్యవస్థలన్నీ దెబ్బతిన్నాయని ఆరోపించారు. విపక్ష పార్టీ పై బురద జల్లడం కార్యక్రమాలతో పాలన గాలికొదిలేశారని అన్నారు. స్కూళ్లలో కలుషితాహారంతో వందలాది మంది అనారోగ్యం పాలవుతున్నారు. గుడ్లవల్లేరు కాలేజీలో హిడెన్ కెమెరాలు పెట్టినట్లుగా వస్తున్న ఆరోపణలు తీవ్రమైనవి. చంద్రబాబు ఇకనైనా మేలుకోండి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు అని ట్వీట్ చేశారు.

# ఏపీలో ఫీజు రియంబర్స్‌మెంట్‌పై మంత్రి లోకేష్ కీలక నిర్ణయం

అమలు మీద నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం తీసుకున్న విధానాల వల్ల స్కూల్ డ్రాపౌట్స్ పెరిగాయని లోకేష్ మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకున్న నిర్ణయాలు సమీక్షిస్తున్నామని మంత్రి తెలిపారు.

ఈ క్రమంలో 'నాడు నేడు పథకం','మన బడి మన భవిష్యత్' పేరుతో కొనసాగిస్తామని ప్రకటించారు. సీబీఎస్ఈ పరీక్షలకు ప్రిపరేషన్ లేకుండా వెళ్లడంతో విద్యార్థులకు నెగటివ్ ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీలో విద్యా వ్యవస్థలో సంస్కరణలు అవసరం అని నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై ప్రత్యేక ఫోకస్ పెట్టిందని విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

## చర్చనీయాంశంగా బాలీవుడ్ నటి కేసు వ్యవహారం..వేళ్లన్నీ ఆ పోలీసుల వైపే?



అమరావతి (**అఖండ భూమి**)

ఏపీ రాజకీయాల్లో నటి జత్వాని కేసు వ్యవహారం ప్రకంపనలు రేపుతోంది. ఇప్పటికే విజయవాడ చేరుకున్న ఆమె ఓ హోటల్‌లో బస చేశారు. ఆమెను ఈ మధ్యాహ్నం విచారణ అధికారి స్రవంతి రాయ్ కలవనున్నారు. ప్రస్తుతం తన లీగల్ టీంతో నటి చర్చలు జరుపుతున్నారు. అనంతరం వారంతా కలిసి విజయవాడ సీపీని కలవనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆమెతో విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుతో ఫోన్లో మాట్లాడినట్టు సమాచారం. అక్రమ నిర్బంధం, మహిళా సిబ్బంది లేకుండా ఇక్కడికి తీసుకొని రావడం తీవ్ర నేరంగా పరిగణిస్తున్నారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ చెబితేనే ఇలా తీసుకు వచ్చినట్లు కింద స్థాయి సిబ్బంది చెబుతున్నారు. ఈ కేసు వెనుక పెద్దలు ఎవరు ఉన్నారనే దానిపై పోలీసులు, ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ కూడా సీరియస్ గా పరిగణించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఒకరిద్దరు అధికారులను ఉన్నతాధికారులు పిలిపించి మాట్లాడినట్లు సమాచారం. ఇందులో పాత్రధారులు ఎవరు, సూత్రధారులు ఎవరు అనే అంశం త్వరలో తేలనుంది. ఇప్పటికే ముగ్గురు సీనియర్? ఐపీఎస్? అధికారుల పై ఈ కేసులో ఇప్పటికే ఆరోపణలు వచ్చాయి. కింది స్థాయి అధికారులు ఎవరు ఉన్నారు..? ఎవరి కోసం ఇదంతా చేశారు అనే విషయాలు విచారణలో తేలనుంది.

## మందుబాబులకు చంద్రబాబు సర్కార్ గుడ్ న్యూస్..!



అమరావతి

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం మందుబాబులకు గుడ్ న్యూస్ చెప్పింది. లిక్కర్ పాలసీ పై కీలక నిర్ణయం తీసుకోబోతుంది. రాష్ట్రంలో 2019 కంటే ముందున్న తరహా విధానాన్నే మళ్లీ తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ తరహా మద్యం విధానమే అమలు చేసేందుకు ఎక్సైజ్ శాఖ సిద్ధమైంది. కావున తెలంగాణలో ప్రజెంట్ అమలవుతున్న విధానాన్ని కొన్ని మార్పులు చేసి ఏపీలో కూడా ప్రవేశపెట్టాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మద్యం రిటైల్ వ్యాపారాన్ని ప్రైవేటుకే అప్పగించనుండగా, దరఖాస్తులకు రూ.2 లక్షల నాన్ రిఫండబుల్ ఫీజు విధించే ఆలోచనలో ఉంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో మద్యం విధానం పై కమిటీ అధ్యయనం చేసింది. సెప్టెంబర్‌లో మద్యం విధానం ఖరారుతో సాటే దరఖాస్తుల స్వీకరించి లైసెన్సులు అందజేసి అవకాశముంది. అక్టోబరు 1వ తేదీ నుంచి కొత్త విధానం అందుబాటులోకి తీసుకొచ్చే యోచనలో ఉంది.

## గుడ్లవల్లేరు కెమెరాల వ్యవహారాన్ని ఆరా తీసిన కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి.. వెలుగులోకి విస్తుపోయే నిజాలు

గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ ఘటనపై కలెక్టర్, ఎస్పీ విచారణ చేపట్టారు. కృష్ణ జిల్లా ఎస్పీ గంగాధర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

ఈ ఇష్యూపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. నేరానికి పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు. అనుమానితుడి నుంచి లాప్ టాప్, ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

అలాగే ఈ ఘటనపై హోంమంత్రి అనిత స్పందించి.. విద్యార్థుల ఆందోళనపై ఆరాతీసింది. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించింది. ఇలాంటి ఘటనలు కాలేజీల్లో పునరావృతం కాకూడదని ఉన్నతాధికారులను ఆదేశించింది.

ఇదిలా ఉండగా.. మరికొంతమంది విద్యార్థులు వాష్ రూమ్ లో ఒక కెమెరా దొరికిందని ఆరోపిస్తున్నారు.అందులో ఎన్ని వీడియోలు ఉన్నాయో ఇంకా తెలియదని భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు వచ్చాక మాత్రం అలాంటివేవీ లేవని చెబుతున్నారని అంటున్నారు. ఎప్పుడూ సెలవు ఇవ్వని కాలేజీ యాజమాన్యం అర్థంతరంగా సెలవు ఎందుకు ఇచ్చిందో తెలియడం లేదంటున్నారు.

గుడ్లవల్లేరు ఘటన నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి కొల్లు రవీంద్ర కాలేజీకి వెళ్లారు. అక్కడ ఆందోళన చేస్తున్న విద్యార్థినులతో మాట్లాడారు. విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## వ్యాచరచన లో గురుకుల విద్యార్థి ప్రతిభ.



జి మాడుగుల **(అఖండ భూమి)**

తెలుగు భాష దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థికి మొదటి బహుమతి వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ వేణు తెలిపారు. గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కే జాన్సన్ అనే విద్యార్థి జిల్లాస్థాయిలో మొదటి స్థానం సంపాదించి పాఠశాలలు గుర్తింపు తీసుకొచ్చారని ప్రిన్సిపాల్ అభినందించారు. వ్యాసరచన పోటీలలో మొదటి స్థానం సాధించిన జాన్సన్ కు పలువులు అభినందనలు తెలిపారు జాన్సన్ కు జిల్లా స్థాయిలో అధికారులు మొదటి బహుమతి అందజేసి అభినందించారు

## ఎనిబెర అనూష ఆధ్వర్యంలో వనం - మనం కార్యక్రమం

### ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి : ఎనిబెర అనూష దూపాడు గ్రామ సర్పంచ్ త్రిపురాంతకం మండలంలో అట్టహాసంగా వనం - మనం కార్యక్రమం



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

లిరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు త్రిపురాంతకం మండలం దూపాడు



గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన "వనం - మనం" కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఎనిబెర అనూష గారు మరియు మండల ఏ పి ఓ వై. సుజాత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆళ్ల నాసర్ రెడ్డి మరియు టీడీపీ మండల కూటమి నాయకులు , డి ఎల్ డి ఓ, ఎమ్మార్వో, ఎంఈఓ, ఏ పి ఎం అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,దూపాడు గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ ,ఆశ కార్యకర్తలు ,ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి మొక్కలను నాటడం జరిగింది.

## విద్యార్థులు ప్రతి పుట్టినరోజు నాడు ఒక మొక్కను నాటాలి.

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ కుమార్.**

వేపాడ,**(అఖండ భూమి)**





విద్యార్థులు తమ ప్రతి పుట్టినరోజు నాడు ఒక మొక్కని నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ కుమార్ విద్యార్థులకు తెలిపారు.మండలంలోని సోంపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.పి.ఎ రాజు,ఎన్.జి.సి,భారత్ స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసర ప్రాంతాలలో మామిడి,జామ,తదితర పండ్ల మొక్కలను నాటారు.అనంతరం పాఠశాలలో జరుగుతున్న సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్.జి.సి,సెల్ఫ్ అసెస్మెంట్,ఆట స్థలం మొదలైన అంశాల్లో పలు సూచనలను అందించారు.అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న తిది భోజన కార్యక్రమానికి అరటి పండ్లను విరాళంగా అందించిన పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఆతవ రవిశంకర్ ను డీఈవో ప్రేమ కుమార్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడం వలన మానవళి ఆరోగ్యం మెరుగుపడుతుందని, కాలుష్యం నుండి వాతావరణాన్ని కాపాడుకోవడానికి చెట్లు ఎంతగానో దోహదపడతాన్నారు.అందుకే విద్యార్థులు తమ పుట్టినరోజు నాడు ఒక మొక్కను నాటడం అలవాటుగా మార్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్.కోట ఎంఈఓ సి.హెచ్ కూర్మారావు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో అద్భుతంగా జరిగిన వనమహోత్సవం

### ఉపాధి హామీ ఏపీఓ సమకూర్చిన 50మొక్కలు

### పాల్గొన్నఎంపిడిఓ,ఎంఈఓ,ప్రిన్సిపాల్, టీచర్లు, విద్యార్థులు

వేపాడ **(అఖండ భూమి)**





మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడుపేటలో గల డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో వణమహోత్సవం కార్యక్రమం అద్భుతంగా చేపట్టారు. మండల ఉపాధి హామీ ఏపీఓ ఆదిలక్ష్మి ముందస్తుగా 50మొక్కలు సమకూర్చడమే కాకుండా సిబ్బంది పర్యవేక్షణా సహకరం తో గోతులు కూడా తీయించారు.శుక్రవారం ఉదయం ఎంపిడిఓ పట్నాయక్, మండల విద్యాశాఖాధికారి జి. జగదీశ్వరరావు తదితరులు పాఠశాలకు విచ్చేయగా ప్రిన్సిపాల్ ఉషారాణి సారథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయని సారథ్యంలో ముందుగా మొక్కలు నాటడం, పెంపకం, వాటి ప్రయోజనానికి సంబంధించి విద్యార్దులు ప్లెకార్డులు చేత పట్టుకొని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ పట్నాయక్ మాట్లడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎంఈఓ జగదీస్వరరావు మాట్లడుతూ భూభాగంలో 33శాతం ఉండాల్సిన అడవులు మనిషి స్వార్థం కారణంగా 23శాతానికి పడిపోవడం వల్ల పర్యావరణ పరిరక్షణ దెబ్బతినడం వర్షాలు పుష్కలంగా కురవక పోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు నాడు ఒక మొక్కను నాటుతూ జీవిత కాలంలో ఒక్కొక్కరు 60మొక్కలు చొప్పున నాటి ఆక్సిజన్ శాతం పెరగడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెలిపాక ఆర్జునమ్మ, మండల వ్యవసాయాధికారి సీబీ యశ్వంతరావు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీచర్లు, విద్యార్దులు, వైద్యసిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్శిపూడి గ్రామంలో ఉండమట్ల జానకి రామయ్య విగ్రహం ధ్వంసం.

ఆలమూరు **(అఖండ భూమి)**





ఆలమూరు మండలం నర్శిపూడి గ్రామంలోని



తూర్పు వీధి రామాలయం వద్ద ఉన్న ఉండమట్ల జానకి రామయ్య విగ్రహాన్ని గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విగ్రహం చుట్టూ గోనె సంచులు టైర్లు వేసి నిప్పు పెట్టారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు విషయం తెలుసుకున్న ఆలమూరు ఎస్సై ఎం అశోక్ సంఘటనా స్థలానికి పరిశీలించి స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులు ఎంతటి వారినైనా ఉపేక్షించి లేదని హెచ్చరించారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను గుర్తించి సత్వరమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలంటూ గ్రామస్తులు నిరసనలు తెలియ జేశారు.

## యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

### చోద్యం చూస్తున్న అధికారి యంత్రాంగం

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



మండలంలోని ఆడాకుల పంచాయతీ పరిధిలో యదేచ్చగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఆడాకుల పంచాయతీ పరిధి గ్రామాల నుండి నిత్యం ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా సాగుతున్న ఇటు రెవెన్యూ అధికారులు గానీ అటు పోలీస్ యంత్రాంగం గానీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ పరిధిలోగల తాండవ నది పరివాహక ప్రాంతం నుండి నిత్యం ట్రాక్టర్లతో ఇసుకను అక్రమార్కులు మైదాన ప్రాంతానికి తరలిస్తూ కాసులు కూడబెట్టుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతం నుండి ట్రాక్టర్ల ద్వారా నిత్యం మైదాన ప్రాంతానికి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న స్థానిక రెవెన్యూ సిబ్బంది గానీ సచివాలయ సిబ్బంది గానీ అటు పోలీసు యంత్రాంగం గాని పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమార్కులు ఇసుకను తరలించకపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ యదేచ్చగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ చైర్మన్ గోళ్ళ సుబ్బారావు పుట్టినరోజు వేడుకలు

యర్రగొండపాలెం **(అఖండ భూమి)**



యర్రగొండపాలెం : తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య సీనియర్ నాయకులు, త్రిపురాంతకేశ్వర స్వామి బాల త్రిపుర సుందరి దేవి ఆలయం మాజీ చైర్మన్ గోళ్ళ సుబ్బారావు పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా సుబ్బారావు చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేగినాటి శీను,ఒంగోలు ఆదిరెడ్డి, కందుల నారాయణ రెడ్డి, చేదురి కిషోర్, కొప్పర్తి వెంకట్ రెడ్డి, పటాన్ నాసర్ ఖాన్, యాసిన్, చేదురి కన్నా , తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాలు.

### మొక్కలు నాటిన పలు గ్రామాల సర్పంచులు

వేపాడ, **(అఖండ భూమి)**



మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవ కార్యక్రమాలను గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ముకుందపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి కనకరాజు,మాజీ సర్పంచ్ జామి అప్పలనాయుడుల సారథ్యంలో వన మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో పలు రకాల మొక్కలు నాటారు.అలాగే సింగరాయి గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు,ఉపాధిహామీ సిబ్బంది,కూలీలతో కలిసి గ్రామంలోని తమ్మయ్య ట్యాంకు వద్ద మొక్కలను నాటారు.అదే విధంగా పెద్ద కృష్ణ రాజపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ ముమ్ములూరి జగన్నాథం గ్రామ పరిసర ప్రాంతాల్లో పలు మొక్కలు నాటారు.నల్లబిల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్,కూటమి నాయకులు భోజంకి మహేష్ గ్రామంలో గల చెరువు గట్టుపై పలు మొక్కలు నాటారు.అదేవిధంగా వేపాడలో గల మూడు అంగన్వాడీ కేంద్రాలు,నీలకంఠ రాజపురం, అరిగిపాలెం గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా అంగన్వాడి కార్యకర్తలు మంగలక్ష్మి,రాజేశ్వరి,దేవి,మూ కల రాంబాయ్,జొన్నపల్లి కనకమహాలక్ష్మిలు వన మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి విద్యార్థుల సమక్షంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బొద్దాం,నీలకంఠరాజపురం క్లస్టర్ల సూపర్వైజర్లు కామేశ్వరి, బాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పట్ల జాగ్రత్తలు పై అవగాహన...



ఎస్ రాయవరం(**అఖండ భూమి**)

జిల్లా వైద్యరోగ్యశాఖ అధికారి కే బాలాజీ మరియు జిల్లా మలేరియా అధికారి కె వరహాలు దొర ఆదేశాల మేరకు మరియు జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి పీజే ఎం ఆర్ పి నాయుడు సూచనల మేరకు పెనుగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారులు డాక్టర్ రాజేశ్వరి , డాక్టర్ రామ్ నాయక్ ఆదేశాల మేరకు ఆరోగ్య బోధకుడు శ్రీనివాస్ మరియు హెల్త్ సూపర్వైజర్ ఆదినారాయణ మూర్తి ఆధ్వర్యంలో పెనుగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల హెల్త్ వెల్నెస్ సెంటర్లలో ఉన్న గ్రామాల్లో పిల్ల కాలువలు, పిల్ల చెరువులు, నీరు వాడని నూతులు, ఎక్కువగా నీరు నిల్వ ఉన్నచోట ప్రదేశాల్లో గంబుషియా చేపలు వదలడం వల్ల లార్వాను పూర్తిగా ఎలిమినేషన్ చేయడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా గంబుషియా చేపలు వదిలే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య పర్యవేక్షకులు షేక్ అమీర్ షాజిద్, ఎన్ దేవరాజు, ఎన్ సత్తిబాబు పాల్గొన్నారు. హెల్త్ వెల్నెస్ సెంటర్ వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

## ఓర్వకల్లు ఎస్సై గజదొంగ నుంచి ఆరు మోటార్ సైకిల్ చాకచక్యంగా రికవరీ చేశారు...



ఓర్వకల్ రూరల్ (**అఖండ భూమి**)

కర్నూలు టౌన్ డీఎస్పీ జై. బాబు ప్రసాద్ మరియు కర్నూలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఎం. చంద్ర బాబు నాయుడు గారి ఉత్తర్వుల మేరకు 29.08.2024 వ తేది ఓర్వకల్ పోలీసుస్టేషన్ ఎస్సై యూ. సునిల్ కుమార్, వారి సిబ్బంది, ఓర్వకల్లు మండలము, సోమయాజులపల్లె గ్రామము దగ్గర గల బేతంచెర్ల క్రాస్ రోడ్డు వద్ద ఓర్వకల్ పోలీసు స్టేషన్ లో నమోదు అయినటువంటి కేసులలో ముద్దాయి అయిన షేక్ మహమ్మద్ వలీ, వయస్సు 30 సంవత్సరాలు, తండ్రి షేక్ సుల్తాన్ సా, %ఎచీశీ. 2-428-230ూా%, బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల టౌన్ మరియు జిల్లా అను అతడిని అదుపులోనికి తీసుకొని అతడి దగ్గర నుండి పల్సర్ కంపెనీ కు చెందిన 4 మోటార్ సైకల్ లు, ఒక ప్యాషన్ ప్రో మోటార్ సైకల్ మరియు ఒక హీరో సీడీ డౌన్ మోటార్ సైకల్ మొత్తం 6 మోటార్ సైకల్ లను రికవరీ చేయడం చేసి ముద్దాయిని జుడీషియల్ కస్టడీ కు తరలించడం జరిగింది. రికవరీ చేసిన 6 మోటార్ సైకల్ ల విలువ సుమారు రూ 2,80,000:00 ఉంటుంది. ఎవరైనా మండలంలో బెల్టు షాపులు నిర్వహించినా, నాటుసారా, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించడం అయినది. ఎస్సై ఓర్వకల్ పోలీస్ స్టేషన్

## నేషనల్ బాక్సింగ్ విభాగానికి ఎంపికైన నర్సీపట్నం డిగ్రీ కళాశాల విద్యార్థిని...

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం,(**అఖండ భూమి**)



జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న భాగంగా నర్సీపట్నం డిగ్రీ కళాశాల విద్యార్థిని బాక్సింగ్ విభాగంలో భాగంగా నర్సీపట్నం కు చెందిన బొమ్మాలి కవిత నేషనల్ కు ఎంపిక కావడం జరిగింది. అయితే నేషనల్ కు ఎంపిక కావడం పట్ల కవితకు సర్వత్ర ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతిభావంతమైన క్రీడాకారులను ప్రోత్సహించే భాగంగా నిర్వహించిన క్రీడా దినోత్సవం లో భాగంగా నర్సీపట్నం నుండి బాక్సింగ్ కు నేషనల్ కు ఎంపికైన కవితను అనకాపల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డుతో సన్మానం జరిపిన కార్యక్రమం జరిగిందన్నట్లుగా కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం బాక్సింగ్ కోచ్ శేఖర్, చైర్మన్ వెలగా సత్యనారాయణ రావు, కమిటీ సభ్యులు, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

## "హెచ్.ఐ.వి . పట్ల అవగాహన ".

ఎస్ రాయవరం (**అఖండ భూమి**)





మండలంలో పేట సూది పురం ఉ ప్పరా ప ల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో" మీకు తెలుసా "శు క్రవారం న ఈ కార్యక్రమంలో లింక్ వర్క్ ర్ స్కీమ్ సూపర్వైజర్ డిస్ట్రిక్ట్ డి రమణ , మాట్లాడుతూ హెచ్.ఐ.వి.మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వం లో" మీకు తెలుసా"

జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి క్యాంపెయిన్

కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా .జనాభా లో హెచ్ ఐవి మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అవగాహన మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన

కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్.ఐ.వి .పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా

హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎస్. రాయవరం మండలం, పేట సూదిపురం ( వినయ్ జూనియర్ కాలేజ్ స్టాప్ మరియు ఉప్పరాపల్లి గ్రామం జడ్పీ హైస్కూల్ స్టాప్ మరియు హెల్త్ స్టాఫ్ ఏ. ఎన్. ఎం. ఆశ వర్కర్స్ గ్రామ సచివాల సిబ్బంది గ్రామస్తులు యూత్ , లింక్ వర్కర్స్ ఎస్. భవాని , వై. అప్పలనర్స మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఘనంగా వన మహోత్సవం





**ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజాన వీర సూర్య చంద్ర చంద్ర హాజరు**


గొలుగొండ అనకాపల్లి జిల్లా (**అఖండ భూమి**)

గొలుగొండ మండలం అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట అటవీ శాఖ రేంజ్ అధికారి సుంకర వెంకట్రావు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎల్ పురం హైస్కూల్ లో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. దాని కోసం ప్రతీ ఒక్కరు విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సత్యనారాయణ, సెక్షన్ అధికారి లక్ష్మణ్, జనసేన పార్టీ నాయకులు రేగుబళ్ల శివ, సలాదుల ప్రసాద్, దంగుల రమేష్, ప్రధానోపాధ్యాయులు వి నాగభూషణం తోటి ఉపాధ్యాయులు రామరాజు తదితరు ఉపాధ్యాయులు స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ లగుడు వెంకట అప్పలనాయుడు ఫారెస్ట్ సిబ్బంది . విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## పలుపత్ర కషాయం వరి పంటకు ఎంతో మేలు- మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ

వేపాడ (**అఖండ భూమి**)

మండలంలోని నీలకంఠరాజుపురం గ్రామంలో పలుపత్ర కషాయం ఎలా తయారు చేయాలో శుక్రవారం రైతులకు శిక్షణ ఇచ్చారు . అలాగే పలుపత్ర కషాయం ఎలా ఉపయోగించాలో అలాగే ఈ కషాయం అనేది వరిపంటకే కాకుండా అనేక పంటలకు అన్ని రకాల తెగుళ్ళకు చాలా ఉపయోగపడుతుందని మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యాంకర్ సన్యాసమ్మ,ఐ సి ఆర్ పి దుంగల దేముడు,డ్వాక్రా మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ బాధ్యత ప్రతి ఒక్కరికి ఎంపీపీ "బడుగు రమేష్"

కొయ్యూరు అల్లూరి జిల్లా (**అఖండ భూమి**)



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ బడుగు రమేష్ పిలుపునిచ్చారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో మేరీ రోజ్, వైస్ ఎంపీపీ నూకాలమ్మ, కొయ్యూరు రాజేంద్రపాలెం సర్పంచులు సింహాచలం బాలరాజులతో కలిసి ఎంపీపీ రమేష్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితాంధ్ర కోసం అడుగులు వేద్దాం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం అనే నినాదాన్ని ప్రజల చెంతకు చేర్చాలన్నారు. అడవులు చెట్లను నరకడాన్ని నిషేధిస్తూ ప్రతి ఒక్కరం మొక్కలు నాటిన నాడే భావితరాలకు స్వచ్ఛమైన కాలుష్య రహిత పర్యావరణాన్ని అందజేయగలుగుతామన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథక ఏపీవో శ్రీనివాస్, వాటర్ షెడ్ పిఓ శంకర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథక సిబ్బంది పాల్గొన్నారు.

## విష జ్వరాలు, సీజనల్ వ్యాధులపై అధికారులు దృష్టి సారించాలి

**"ఆశ్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి"**

**ఎంపీపీ "బడుగు రమేష్"**

కొయ్యూరు అల్లూరి జిల్లా (**అఖండ భూమి**)




సీజనల్ వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ బడుగు రమేష్ ఆదేశించారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఆదివాసి గిరిజనుల నివాసాల చెంతనే పశువుల శాలలు ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. జ్వరాలతో ఏ ఒక్క మరణం సంభవించకూడదనేదే తన ఉద్దేశ్యం అని అందుకు వైద్య సిబ్బంది పంచాయతీ అధికారులు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణ చర్యలు చేపట్టి రోగాలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. కాచిన నీరు తాగాలని, వేడి పదార్థాలను భుజించాలని తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఆశ్రమాలపై ప్రత్యేక దృష్టి సారించండి

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై ఏటిడబ్ల్యూఓ, ఎంఈఓలు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ సూచించారు. సమస్య వచ్చినప్పుడు స్పందించడం కంటే ముందుగానే ఆశ్రమాలను పర్యవేక్షిస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఒకే చోట వందలాది మంది విద్యార్థులు ఉండటంవల్ల వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఆశ్రమాలలో సరైన డ్రైనేజీ వ్యవస్థలు లేక అన్నం వచ్చిన గంజి, మురికి నీరు బయటకు పోయే అవకాశం లేక దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. కావున ఎప్పటికప్పుడు మండల విద్యాశాఖ అధికారి, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీ చేస్తూ విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలని కోరారు.


## మల్లికార్జున స్వామి ఆలయంలో శని త్రయోదశి అభిషేకాలకు ఏర్పాట్లు

### నేటి శని త్రయోదశి పూజలకు విశిష్ట ఫలితం

### అర్చకులు నాగుశర్మ

కొయ్యూరు అల్లూరి జిల్లా

(**అఖండ భూమి**)




కొయ్యూరు గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో శని త్రయోదశి ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు నాగుశర్మ తెలిపారు. శని త్రయోదశి నాడు శని దేవునికికి ప్రీతికరమైన తిల దానంతో పాటు తైలాభిషేకాన్ని నిర్వహిస్తే ఏఏ గ్రహ, జాతక, అర్ధాష్టమశని, ఏలినాటిశని దోషాలు బాధలు తొలగి ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ఈనెల 31 శనివారం వచ్చే శని త్రయోదశి అమావాస్య ముందు రావడంతో పాటు పుష్యమి నక్షత్రం కలవటంతో ఈ శని త్రయోదశినాడు జరిపే పూజలు, అభిషేకాలకు విశిష్ట ఫలితం లభిస్తుందని ఈతి బాధలు క్రమంగా తొలగుతాయన్నారు. శని త్రయోదశి సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో నవగ్రహ మండపం వద్ద ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అరుదు గా వచ్చి ఈ అవకాశాన్ని భక్తులంతా సద్వినియోగం చేసుకొని శనీశ్వరునికి ప్రత్యేక పూజ అభిషేక కార్యక్రమాలు నిర్వహించి సమస్త దోషాలను నివృత్తి చేసుకోగలరని ఆయన కోరారు.

# సిపిఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులు తక్షణం ఉపసంహరించాలి

ఎన్నికల హామీల్లో భాగంగా ఓపిఎస్ విధానాన్ని అమలు పరచాలి

మంత్రి లోకేష్ కు ఏపీసిపిఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు గాడి సూర్య ప్రకాష్ విన్నపం

గొలుగొండ అనకాపల్లి జిల్లా **(అఖండ భూమి)**

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఓపిఎస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని ఏపీసిపిఎస్ఈఏ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గాడి సూర్యప్రకాష్ కోరారు. విశాఖపట్నంలో ఐటీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన సూర్య ప్రకాష్ ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగులమైన తామంతా గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై పూర్తిగా మోసపోయామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సిపిఎస్ ఉద్యోగులకు న్యాయం చేస్తారనే ఆశాభావంతో అందరూ నిలిచామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక జిపిఎస్ చట్టాన్ని రద్దు చేయడం అభినందనీయమని, అయితే కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు తీసుకొచ్చిన యుపిఎస్ చట్టానికి సైతం రాష్ట్ర ప్రభుత్వం దూరంగా ఉండాలని కోరారు. జిపిఎస్ యుపిఎస్ విధానాల వల్ల తమకు నష్టం వాటిల్లుతుందని కాబట్టి ఎన్నికల హామీల్లో భాగంగా ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలుపరుస్తూ తమకు న్యాయం చేయాలని కోరుతూ మంత్రి లోకేష్ కు వినతి పత్రం సమర్పించినట్లు



సూర్య ప్రకాష్ తెలిపారు. సిపిఎస్ జిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను త్వరితగతిన ఉపసంహరించే చర్యలు చేపట్టాలని ఆయన మంత్రిని కోరారు. సిపిఎస్ ఉద్యోగుల సమస్యలను విన్న మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని ఉద్యోగుల సమస్యకు మంచి పరిష్కారం చూపెడతామని హామీ ఇచ్చారని సూర్య ప్రకాష్ తెలిపారు.

# హెూం మంత్రి ఇంట్లో వరలక్ష్మీ వ్రతం..

నక్కపల్లి **(అఖండ భూమి)**

మండలంలో సారిపల్లి పాలెం గ్రామంలో హెూంమంత్రి స్వగృహం నందు వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రావణమాసంలో చివర శుక్రవారం కావున వ్రతం ఆచరించి వేద పండితులతో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి నాలుగు మండలాల నుంచి మహిళలు హాజరయ్యారు వీరికి పూజ అనంతరం తాంబూలాలు సమర్పించి న హెూం మంత్రి. ప్రతి ఒక్కరు ఆశీర్వాదం తీసుకున్నారు. సుమారు 2000 మంది మహిళలు ఈ కార్యక్రమానికి హాజరైనట్లు పేర్కొన్నారు. తాంబూలాల్ తీసుకున్న ప్రతి ఒక్కరిని అమ్మవారి ప్రసాదం తీసుకొని ప్రతి మహిళ వంగలపూడి అనిత ను ఆశీర్వదించారు పది కాలాలపాటు మీరే మాకు ఎమ్మెల్యేగా రావాలి అంటూ మీలాంటి గొప్ప వ్యక్తి మా నియోజకవర్గంలో ఉండడం మా అదృష్టం అంటూ మా ప్రజల కష్టసుఖాలు చెప్పుకునే రీతిలో మీరు నడుచుకున్నందుకు వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.





# జనరంజకంగా పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

**గిరిజనుల సమస్యలపై స్పందించినక్వారీలయజమానులు**

**సానుకూలంగా స్పందించిన జేసి, డిఆర్వోలు, ఎన్జీఓలు**

వేపాడ **(అఖండ భూమి)**

మండలంలోని వీలుపర్తి శివారు పెదగుంగాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 07లోని రెండు హెక్టార్లలో 75వేల క్యూబిక్ మీటర్లు రోడ్ మెటల్ త్రవ్వకం కొరకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణలో శుక్రవారం జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జనరంజకంగా జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. మాధవన్, డీఆర్వో అనిత, మండల తహసీల్దార్ సన్యాసి నాయుడు, మైనింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు,గ్రామ పెద్దలు శానాపతి అప్పారావు, వార్డు మెంబర్ కాపు వెంకటేశ్వరరావు,గోకేడ సత్యం నాయుడు, గోకేడ నాగభూషణం, గోకేడ అప్పలనాయుడు, కొప్పల అప్పారావు, వరపుల సన్యాసిరావు,పలువురు (ఎన్జీఓలు) పర్యావరణకార్యకర్తలు మాట్లాడుతూ మెస్సర్స్ గండి సన్యాసినాయుడుకు క్వారీ తవ్వకానికి అనుమతులు మంజూరు చేసేందుకు ఎటువంటి అభ్యంతరాలు లేవని స్పష్టం చేశారు. అయితే ఇక్కడి క్వారీల యజమానులు గతంలో ఇచ్చిన హామీలు అమలు జరిగేలా చూడాలని కోరారు. ఈ మేరకు స్పందించిన క్వారీల యజమానుల తరపున టీడీపీ నాయకులు గోగాద జగన్నాథంనాయుడు వేదికపై మాట్లాడుతూ గిరిజనుల కోరినట్లుగా త్వరలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, రోడ్డు అభివృద్ధి, ఇరువైపులా మొక్కలు నాటడం, స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పన, స్థానిక ఎమ్మెల్యే కోళ్ళ




లలితకుమారి సహకారంతో సిఎస్ఆర్ నిధులను రాబట్టి రోడ్డును అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీనిపై జేసి మాధవన్, డీఆర్వో అనిత తదితరులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు టీడీపీ వైసీపీ నాయకులు, సీఐ కె. రవికుమార్, ఎస్సై కోనేటి రాజేష్, రెవెన్యూ,పంచాయతీ ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంగోలు డీఎస్పీ రాయపాటి.శ్రీనివాస రావు ని కలిసిన బి-జి మానవ హక్కుల- అవినీతి నిరోధక సంఘం నాయకులు

ప్రకాశం జిల్లా/ ఒంగోలు :**(అఖండ భూమి)**

బి-జి మానవ హక్కుల సంఘం అవినీతి నిరోధక సంఘం ఫౌండర్ %డ% జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా చైర్మన్ షేక్. ఆసీమ్ బాషా గారు, ప్రకాశం జిల్లా మహిళా విభాగం సభ్యురాలు శ్రీమతి.అరుణ కుమారి గారు, మానవ హక్కుల సంఘం ఏ.సి.ఏ టీమ్ సభ్యులు మధుర శ్రీ (శ్రీనివాసులు) గారు, కలిసి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఒంగోలు డీఎస్పీ రాయపాటి.శ్రీనివాస రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేసిన బి %డ%జి మానవ హక్కుల %డ% అవినీతి నిరోధక సంఘం సభ్యులు. ఈసందర్భంగా మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు గుండా రెడ్డి. వారు సంస్థ గురించి డీఎస్పీ గారితో వివరిస్తూ నిత్యం జరిగే మహిళ సమస్యల పరిష్కారం కోసం, కుటుంబ సమస్యల పరిష్కారం కోసం, నిరుపేద కుటుంబాల పిల్లల కోసం వారి హక్కుల పరిరక్షణ కై మానవ హక్కుల సంఘం పని చేస్తుంది అని, నిరుపేద ఆర్థికంగా సహాయం చేయడంలో మానవ హక్కుల సంఘం ముందు ఉంటుంది అని డీఎస్పీ గారికి మానవ హక్కుల అవినీతి నిరోధక సంఘం జాతీయ అధ్యక్షులు గుండా రెడ్డి మల్లికార్జున రెడ్డి గారు వివరించడం జరిగింది. అదేవిధంగా డీఎస్పీ గారు మాట్లాడుతూ సమాజం కోసం పని చేసే తమరి లాంటి సేవ సంస్థ లు, మానవ హక్కుల సంఘం కి మా యొక్క పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని డీఎస్పీ గారు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం సంస్థ జాతీయ అధ్యక్షులు గుండా రెడ్డి మల్లికార్జున రెడ్డి గారు, జిల్లా చైర్మన్ షేక్. ఆసీమ్ బాషా గారు, ప్రకాశం జిల్లా మహిళా విభాగం సభ్యురాలు శ్రీమతి.అరుణ కుమారి గారు, మానవ హక్కుల సంఘం ఏ.సి.ఏ టీమ్ సభ్యులు మధుర శ్రీ (శ్రీనివాసులు) సభ్యులు పాల్గొనటం జరిగింది.




# "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ .

యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులతో, సర్వీసులో ఉంటూ మృతి చెందిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ గారు.




సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం పోలీస్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటాం సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తాం జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ దూడి ఐపీఎస్ పోలీస్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ దూడి ఐపీఎస్ తెలిపారు. ఆగష్టు 30న శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా బాపట్ల జిల్లాలో సర్వీసులో ఉంటూ వివిధ కారణాలతో మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులతో, పోలీసు శాఖలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీసు ఉద్యోగులతో ప్రత్యేకంగా సమావేశమై, వారి వ్యక్తిగత సమస్యలు, ప్రభుత్వం నుండి ఇంకనూ రావల్సిన బకాయిలు, ఇతర రాయితీలు గురించి సమీక్షించారు.

ఒక్కొక్కరితో ఎస్పీ గారు ప్రత్యేకంగా మాట్లాడి వారికి ప్రభుత్వం నుండి రావలసిన భద్రత, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, చేయూత, విడో ఫండ్, కార్పస్ ఫండ్, అడిషినల్ కార్పస్ ఫండ్, గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ నగదు వంటి ప్రభుత్వం నుండి రావాల్సిన ఇతర రాయితీలు సకాలంలో అందినది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ప్రభుత్వం నుండి బకాయి ఉన్న వాటి ప్రస్తుత స్థితిగతులను గురించి పోలీసు కార్యాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన చర్యలు చేపట్టాలని కార్యాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులకు, సర్వీసులో ఉంటూ మృతి చెందిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఎవైనా సమస్యలు ఎదురైతే స్వయంగా తమకు తెలపవచ్చునన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ గ, ఏ ఓ. బి. శ్రీనివాస్ , వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాస్ రెడ్డి గారు, బి %డ% పే సెక్షన్ సూపరెంటెంట్ బి.రాధ గారు, ఏ సెక్షన్ సూపరెంటెంట్ షేక్. కరీముల్లా షావలి గారు, డి.పి.ఓ లోని వివిధ విభాగాల సిబ్బంది, ఉద్యోగ విరమణ చేసిన పోలీసు ఉద్యోగులు, మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులు హాజరైనారు.

# కృత్రిమ ఆక్సిజన్ వద్దు మొక్కల ఆక్సిజన్ ముద్దు...

**మొక్కల నాటుదాం**

**భావితరాల భవిష్యత్తు కోసం**

**డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి**

పిట్లల వాని పాలెం **(అఖండ భూమి)**



వనమహోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మొక్కలు నాటాలని భావితరాలకు మొక్కలు ద్వారా ఆక్సిజన్ అందించాలని పిలుపునిచ్చారు వనమహోత్సవంలో భాగంగా సంగుపాలెంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి మొక్కలు నాటటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన శాసనసభ్యులు గౌరవనీయులు వేగేశన నరేంద్ర వర్మ నాకు దండలు బొకేలు వద్దు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం అనే నినాదం ప్రకారం ఈ రోజు మొక్కలు నాటటం జరిగింది ప్రతి ఒక్కరూ విధిగా ఒక్క మొక్క అయినా నాటి దానిని పెంచే నిర్వహణ తీసుకోని పర్యావరణాన్ని కాపాడుకుందాం ప్రకృతి అందాలను చూద్దాం వీల్లుకొనే గాలిని కొనుక్కొనే పరిస్థితికి రాకుండా చూద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బర్మా బుల్లియ్య చెరుకూరి యాదయ్య తోడేటి కిషోర్ బర్మా జాన్ బాబు చందోలు రవి జాన్ సైమన్ మాట్లాపూడి ప్రసన్న చెరుకూరి సంపత బర్మా రూనీస్ కుమ్మరిగుంట చరణ్ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు పూర్తి కాలేదు. నిధులు ఏమైనట్లు

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

పాడేరు మండలం మినుములూరు పంచాయతీ. మినుములూరు నుండి సంగోడి వరకు ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ శాఖ నిధులతో 1 1/2 కిలోమీటర్ రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయి .కానీ రోడ్డు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఉన్న చందంగ సంగోడి రోడ్డు ఉందని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సంగోడి గ్రామంలో 1 1/2 కిలోమీటర్లు బీటీ రోడ్డు ఎం జి ఆర్ జిఈ ఎస్ కోటి20 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయితే రోడ్డు పూర్తి కాలేదు కానీ నిధులు ఏమయ్యాయో తెలియటం లేదని గ్రామస్తులు వాపోతున్నారని అన్నారు. 2022 సంవత్సరం నాటినుండి నేటి వరకు సంవత్సరానికి ఒక కాంట్రాక్టర్ మారుతూ, ఓ కాంట్రాక్ట్ వచ్చి మట్టి పనులు చేస్తే, ఇంకో కాంట్రాక్ట్ వచ్చి పైన క్రషర్ బూడిద వేసి. పనులు అయిపోయిందంటూ బిల్లులు మార్చుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప రోడ్డు మాత్రం ఏ మాత్రం మార్పు జరగలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు గతంలో ఏప్రిల్ నెల సోషల్ ఆడిట్లో మీటింగులో 40 లక్షల రూపాయలు నిధులు బీటీ రోడ్డు కోసం ఖర్చు పెట్టాం. బీటీ రోడ్డు పూర్తయిందా లేదా అని



గ్రామసభలో అధికారులు చెప్పే తప్పు . మాకు తెలియదని తమ సంఘం నాయకులతో గ్రామస్తులు మాట్లాడడం జరిగింది. కనుక రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి బీటీ రోడ్డు నిర్మాణం ఎందుకు ఆలస్యమైంది దీని కారణాలపై సరైన విచారణ జరిపించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని, సంగోడి 70 కుటుంబాలకు రోడ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాసాల దేవేంద్రుడు, నీలయ దొర నూకరాజు, మాసాద భీమారావు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# చెంచు పి.వి.టి.జి లకు నూరుశాతం ప్రభుత్వ పథకాలు పొందేలా చేయడంలో గిరిజన సంక్షేమ శాఖ విశేష కృషి.



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

శుక్రవారం మధుసూదనరావు, ఎ.పి.ఐ.వో. ఐ.టి.డి.ఎ శ్రీశైలం అధికారి వారు మురికిమల్ల చెంచు గూడెం ఆశ్రమ పాఠశాల లలో 60 మంది చెంచు గిరిజనులతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పి. కిరణ్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్, గిరిజన సంక్షేమ శాఖ విజయవాడ నుండి వచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఈ క్రింది విషయాలపై అవగాహన కల్పించి అనేక విషయాలను చెంచు గిరిజనులతో చర్చించడం జరిగింది. ఈ చెంచు గ్రామాన్ని దత్తత గ్రామంగా తెసుకుని నూరు శాతం సంపూర్ణత ను అందించే విధంగా కృషి చేస్తామని వివరించారు. ఆవశ్యకమైన కార్డులు అందించి ప్రభుత్వ సేవలు వినియోగించుకునేల చేస్తామని సూచించారు.

అందులో ముఖ్యంగా, ఇంటింటి సర్వేయ్ చేసి చెంచు కుటుంబాల యొక్క పూర్తిస్థితి గతులను సేకరించి వారికి కావలసిన సేవలను సదుపాయాలను అందిస్తాము అని వివరించారు. ప్రతి పౌరునికి ఆధార కార్డు అత్యంత ముఖ్యమని ఆధార్లేని వారిని గుర్తించి ఆధార్ క్యాంపులు పెట్టించి కొత్త ఆధార్ కార్డులు ఇప్పిస్తామని, ఆధార్ బయోమెట్రిక్, డెమోగ్రాఫిక్ అప్డేట్స్ సేవలు అందిస్తామని, బియ్యం కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, జాబ్ కార్డు లేని వారికీ కొత్త కార్డులు ఇప్పించటం, మరియు వీటిలో కుటుంబ సభ్యులను జత చేర్చటం వంటి సేవలు అందజేస్తామని, రెవిన్యూ లేదా అటవీ భూమి ఉన్నవారికి రైతు భరోసా వచ్చేలా చూడటం, అవి ఎటువంటి తప్పులు లేకుండా వాటి వెబ్ సైట్స్ లో నమోదయ్యాయో లేదో పరిశీలించి తప్పులు ఉంటె సరిచేపిస్తామని చెప్పారు. పొదుపుసంఘం లో అందరు మహిళలు చేరాలని సూచించారు, ఉన్నతి పథకం ద్వారా లోన్ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. గ్యాస్ కనెక్షన్ లేని వారి వివరాలు నమోదు చేస్కొని వారికీ గ్యాస్ స్టవ్ కోసం దీపం లేదా పి.యం.ఉజ్జ్వల పథకం ద్వార పొందేలా చర్యలు తెసుకువస్తామని వివరించారు. ప్రతి మొదటి గర్భావతి పి.యం.యం.వి.వై పతంకం ద్వారా 6000/- ఎ.యన్.సి నమోదు చేసుకుని వినియోగించు కోవాలని సూచించారు. ప్రోగ్రాం అధికారి కరువు పని దినాలను వినియోగించుకోవాలని, ప్రతికుతుమ్బం 150 రోజుల పనిదినాలని వినియోగించుకుని వారి ఆర్ధిక ప్రగతిని సాధించటం తో పాటు వారికి గల సదుపాయాలను వినియోగించు కోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ బయన్న, వి.టి.డి.ఎ గురవయ్య, ప్రెసిడెంట్ గురవయ్య, యన్.ఆర్.ఈ.జి,యస్. టి.ఎ. గురవయ్య, మొదలగు వారు పాల్గొని చెంచుల యొక్క జీవన విధానం వారికి అందవలసిన ప్రభుత్వ పథకాల ప్రాముఖ్యత ను వివరించారు చివరగా సార్డ్స్ సంస్థ ప్రతినిధీ గురవయ్య ఈ కార్యక్రమం ప్రాముఖ్యత చెంచు గిరిజనుల సత్తి గతులు వారి జీవన విధానం ఈ కార్యక్రం యొక్క ముఖ్య విషయాలు మరోక్కసారి అందరికి వివరించి వనం మనం అనే కార్యక్రం ద్వారా పి.కిరణ్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ , గిరిజన సంక్షేమ శాఖ అధికారి చేత మొక్కలు నాటించి ఈ కార్యక్రమాన్ని ముగించారు

# త్రాగునీటి, సాగునీటి కోసం రెండు మినీ రిజర్వాయర్లు నిర్మించాలి .

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాభిరసూల్, జిల్లా సమితి సభ్యులు రోర్లపాడు వెంకటేష్.



తుగ్గలి **(అఖండ భూమి)**

కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా సరిహద్దులో ఉన్న తుగ్గలి మండలంలోని రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం మండలంలో రెండు మినీ రిజర్వాయర్లను నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు నబి రసూల్, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రోల్లపాడు వెంకటేష్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు శుక్రవారం జొన్నగిరి గ్రామంలో రచ్చబండ వద్ద రైతులతో కలిసి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుచ్చకాలమడ గ్రామానికి శనివారం వస్తున్న సందర్భంగా తుగ్గలి మండలము లో రెండు మినీ రిజర్వాయర్లను నిర్మించాలని స్థానిక శాసనసభ్యులు కే ఈ శ్యామ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. తుగ్గలి మండలం అనంతపురం జిల్లాకి ఆనుకొని ఉందని, అనంతపురం జిల్లాలో ఏ వాతావరణ అయితే ఉంటుందో అదే వాతావరణం తుగ్గలి మండలంలో ఉంటుందన్నారు. నిత్యం కరువు కాటకాలకు నిలయమైన తుగ్గలి మండలంలో రైతులు, వ్యవసాయ కూలీలు పంటలు సక్రమంగా పండకపోవడంతో నిత్యం వలసలు వెళ్తున్నారని, వేసిన పంటలు చేతికి రాక అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారనికి వారు తెలిపారు.మండలంలో ఏటువంటి నీటి సౌకర్యం లేదని, దాదాపు 12 చెరువులు ఉన్నా వాటి కింద సాగుబడి లేదని, హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీళ్లు మల్లించే కార్యక్రమంలో భాగంగా చెరువుల్లోకి నీరు వచ్చిన చెరువు కింద ఆ యకట్టు పెద్దగా లేదని, అందుకని రాంపల్లి చెరువును, జొన్నగిరి చెరువును మినీ రిజర్వాయర్లుగా మారిస్తే ఈ రెండు చెరువుల కింద దాదాపు పదివేల ఎకరాలకు నీరు పారే అవకాశం ఉందని అన్నారు. రాంపల్లి నుంచి ఎడమ కాలువ ద్వారా దిగివ చింతల కొండ, రామలింగాయపల్లి ,కె.పి గుడిసెలు ,చెన్నంపల్లి, పగడిరాయి, కొత్తూరు, కడమకుంట్ల గ్రామాల రైతులకు నీరు మళ్ళించొచ్చని అన్నారు. రాంపల్లి కుడికాలువ నుంచి ఎద్దులదొడ్డి, కోతి కొండ, మామిళ్ళకుంట ,తుగ్గలి దాకా నీరు మళ్లించొచ్చని తెలిపారు. అదేవిధంగా జొన్నగిరి చెరువును మినీ రిజర్వాయర్ గా మారిస్తే ఎడమ కాలువ ద్వారా బొల్లవానిపల్లి, ఉప్పర్లపల్లి, ఎర్రగుడి, ఎర్రగుడి తండాలు కు కుడి కాలవ నుండి మదనంతపురం, రాంపురం, ములకల పెంట దాకా నీరును మాలించొచ్చని అన్నారు. అందుకని ఈ రెండు చెరువులను మినీ రిజర్వాయర్ గా మారిస్తే శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టొచ్చని అన్నారు .ఈ రెండు చెరువుల కింద భూసేకరణ అవసరం లేకుండానే రెండు మీటర్ల లోతుగా తవ్వితే ఇక్కడ నీరు నిలువ ఉండే అవకాశం ఉందని అన్నారు. ఎక్కడా భూమి కొనాల్సిన అవసరం లేదని, పంపింగ్ ద్వారా నేరు మళ్ళించొచ్చని తెలిపారు. అందువల్ల ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు కెఈ శ్యామ్ కుమార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, రెండు మినీ రిజర్వాయర్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసే విధంగా చూడాలని వారు కోరారు.

# ప్రజల అనారోగ్య సమస్యల నుండి కాపాడాలని ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం...

**తాసిల్దార్ శ్రీనివాసరావు కి వినతిపత్రం**





సున్నిపెంట **(అఖండ భూమి)**

శ్రీశైల మండలం తాసిల్దార్ కి శుక్రవారం స్థానిక శ్రీశైలం మండల తాహసిల్దార్. శ్రీనివాసులు గారికి ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వై ఆశీర్వాదం ఆయన కలిసి వినతి పత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ ప్రజలు అనారోగ్య సమస్యలను. పురస్కరించాలని

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల. పారిశుద్ధ్య లోపం వల్ల. కృష్ణ నది నీది చేయకుండా. మిస్సింగ్ పటిక నీటిని పరిశుభ్రం చేయకుండా ప్రజలకు సరఫరా చేయడం వలన విష జ్వరాలు మలేరియా టైఫాయిడు డెంగ్యూ కామెర్లతో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తమరికి మనవి చేయడం ఏమనగా రాష్ట్రంలో ఇటివల కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు మలేరియా టైఫాయిడు డెంగ్యూ అనేక జబ్బులతో ఇబ్బందులు పడుతున్నారని. విష జ్వరాలతో బాధపడుతున్నారని. విపరీతమైన చెట్లు కాలువలు చేరిన. ఉదాహరణంగా శ్రీశైలం మండలంలో సుండిపెంట లింగాలుగట్టు చెంచుగూడాలలో ఫలితమైన చెట్లు. మురికి కాలువలు. దానికి తోడు ఎగువ నుండి కృష్ణా నదికి వర్షపు నీరు రావడం వలనసరిగా ఫిల్టర్ చేయకుండా కృష్ణానదిలో నీటిని

సరిగా ఫిల్టర్ చేయకుండా పట్టిక బ్లీచింగ్ పౌడర్ ఇలాంటివి వేయకుండా శుభ్రపరచకుండా ప్రజలకు సరఫరా చేయడం వలన ప్రియతమైన చెట్లు దోమల వలన. మలేరియా టైఫాయిడ్ జలుబు విష జ్వరాలతోప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్తే సరైన ఇంజక్షన్లు మెడిసిన్ లేకపోవడంతో. హాస్పిటలను ఆశ్రయించడం వలన. భారీగా. ఇబ్బందులు పడ్డారని. ప్రధానంగా చెంచు గూడాలలో. గూడెం చుట్టూ చెట్లు మురికి కాలువలు ఉండడం వలన చెంచులకు విష జ్వరాలు భారీగా వ్యాపిస్తున్నాయని. అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్యం ప్రజలకు వైద్య సేవలు అందించేలా మందులకొరత లేకుండా చూడాలని. శ్రీశైలం ప్రాజెక్టులో. స్థానిక పీల్టర్ హౌస్ నందునీటిలో బ్లీచింగ్ పౌడర్ పట్టిక. వేసీ ఫిల్టర్ చేసిన నీటిని ప్రజలకుసరఫరా చేయాలనిమలేరియా టైఫాడుజాండీస్ రాకుండాఅధికారులు ముందు జాగ్రత్త చర్యలుగాప్రజలకు రక్త నమూనాలు ఇంటింటికి వెళ్లి పరీక్షలు చేయాలని. నీళ్లు నిలువలు ఉన్నచోట. స్ప్రే చల్లాలని.. గిరిజన గ్రామాల్లో గూడెం చుట్టూ ఉన్న చెట్లను తొలగించి. శుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని. ప్రజల నుండి కాపాడాలని జిల్లా కలెక్టర్ గారిని. వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఐ టి డి ఏ పి వో. పాటు. ఉన్నత అధికారులను ఐఎఫ్టియు జిల్లా కమిటీ కోరడమైనది. స్పందించిన ఆయన. మిర్చిన సమస్యలని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి.తీసుకెళ్తానని ఆయన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఏ బెనహర్ వై శ్రీను. పి మల్లికార్జున.వెంకటేశ్వర్లు.షేక్షావలి.కొల్లమయ్య వెంకటేశం. శివాభిఅచ్చమ్మమల్లమ్మతదితరులు పాల్గొన్నారు

# గౌరవ ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భధ్రత.

## ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ...

ఓర్వకల్ రూరల్ **(అఖండ భూమి)**




జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపియస్. పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. 2024 ఆగష్టు 31 న (శనివారం) కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ గ్రామం ఓర్వకల్ మండలం లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రానున్న సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు శుక్రవారం ఓర్వకల్లు ఎయిర్ పోర్టు వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు బందోబస్తు, తదితర ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. ప్రోటో కాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగీలాలు, బాంబ్ స్వ్కాడ్ బృందాలతో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లా ఎస్పీ గారి వెంట ఎయిర్ పోర్టు, ఇంటెలిజెన్స్ అధికారులు, డిఎస్పీలు జె. బాబు ప్రసాద్, కృష్ణమోహన్, శ్రీనివాస రావు, సిఐలు ప్రసాద్, చంద్రబాబు నాయుడు, ఎస్సైలు మల్లికార్జున, సునీల్ పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం , కర్నూలు.

# చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.

ఏటూరు నాగారం **(అఖండ భూమి)**




ఏటూర్ నాగారం ప్రభుత్వాసుపత్రిలో తీవ్రమైన రక్త కొరత ఉన్నందున ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలోని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చరిత మెడికల్స్ ప్రొప్రైటర్ గాంజర్ల రామ్మూర్తి సహకారంతో ఏటూర్ నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి 10 యూనిట్ల రక్తం ఇప్పించడం జరిగింది. ఎటునాగారం డివిజన్ పరిధిలో జ్వరాలు కారణంగా తీవ్రమైన రక్త కొరతతో జనాలు ఇబ్బంది పడుతున్నారని ఏటూర్ నాగారం ప్రభుత్వ వైద్య సిబ్బంది మరిన్ని రక్తదాన శిబిరాలు పెట్టాలని చేయూత ఫౌండేషన్ వారిని కోరడం జరిగిందని, దీనిలో భాగంగానే దాతల సహాయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు సాయి ప్రకాష్, చరిత మెడికల్ ప్రొప్రైటర్ గాంజర్ల రామ్మూర్తి, సాయి, పవన్ ,రావుల నరేంద్ర కుమార్,ఆర్ఎంపీ జగదీష్, ఏటూర్ నాగారం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపాల్ కార్యక్రమం లో సాధారణ సమావేశం

**ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహణ**




బెల్లంపల్లి **(అఖండ భూమి)**

చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్ అధ్యక్షతన శుక్రవారం రోజు మునిసిపల్ కార్యాలయములో మునిసిపల్ సాధారణ సమావేశము నిర్వహించడమైనది.ఇట్టి సమావేశానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్య అతిధిగా విచ్చేసినారు.ఇట్టి సమావేశములో పలు అంశాలు తీర్మానించనైనది.

నూతనంగా నిర్మించిన వెజ్ నాన్ వెజ్ భవనంలో 105 షాప్ లు కేటాయించిన వారికి ఒక షాప్స్ కు రూపాయలు 20,000 డిపాజిట్ చెల్లించి 100 బాండ్ పేపర్ పై అగ్రిమెంట్ చేసుకునవలెను, ఒక్క స్టాల్ కు నెలకు 2000/- లు అద్దె ప్రతినెల 3వ తేదీ లోపు చెల్లించవలెనని, ఎవరైనా వరుసగా మూడు నెలలు అద్దె చెల్లించనిచో ఏలాంటి నోటీసు లేకుండా ఆ యొక్క షాపును వేరే వ్యాపారస్తులకు కేటాయించడం జరుగుతుంది. వారు చెల్లించిన డిపాజిట్ మొత్తము రూపాయలు 20,000 జప్తు చేయడం జరుగుతుంది,తిరిగి ఇవ్వబడదు.అలాగే

27 షాపులు/షెటర్స్ గాను ఇట్టి షాపులు కేటాయించిన వారికి ఒక షెటర్స్/షాప్స్ కు రూపాయలు 50,000 డిపాజిట్ చెల్లించి 100 బాండ్ పేపర్ పై అగ్రిమెంట్ చేసుకునవలెను,ముందువైపు గల ఉన్న షట్టర్/షాప్ కు ఒక షట్టర్/షాపు నెలకు రూపాయలు 6,000/-అద్దె మరియు లోపల ఉన్న షెటర్స్/షాప్ కు నెలకు 4,500- ప్రతినెల 3వ తేదీ లోపు చెల్లించవలెనని,ఎవరైనా వరుసగా మూడు నెలలు అద్దె చెల్లించనిచో ఏలాంటి నోటీసు లేకుండా ఆ యొక్క షాపును వేరే వ్యాపారస్తులకు కేటాయించడం జరుగుతుంది. వారు చెల్లించిన డిపాజిట్ మొత్తము రూపాయలు 50000 జప్తు చేయడం జరుగుతుంది తిరిగి ఇవ్వబడదు అని కౌన్సిల్ సభ్యులు సమక్షంలో ఆమోదించనైనది.

వినాయక నిమర్జనం లో భాగంగా వినాయక విగ్రహాలను పోచమ్మ చెరువులో నిమర్జనం చేయుటకు గాను అగుఖర్చు మున్సిపల్ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ ఆమోదించడమైనది.

సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో మహిళలు బతుకమ్మ ఆడు స్థలంలో లైటింగ్ అరేంజ్మెంట్స్ ఏర్పాటు చేయుటకు అగు ఖర్చు మున్సిపల్ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ సభ్యులు ఆమోదించనైనది.

బెల్లంపల్లి పట్టణంలో వర్షాకాలం దృష్ట్యా దోమల వలన వ్యాధులు ప్రబలకుండా 2 దోమల ఫాగింగ్ మిషన్ రిపేర్ చేయుటకు గాను అగు ఖర్చు మున్సిపల్ సాధారణ నిధులనుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ ఆమోదించనమైనది.

కరెంటు స్తంభాలకు సంబంధించి కోటి రూపాయల ఫండ్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో ఆగిపోవడం వలన దానికి సంబంధించిన రిప్రెజెంటేషన్ కౌన్సిల్ సభ్యులందరూ జిల్లా కలెక్టర్ ఇవ్వడం జరిగింది.వారు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది.కౌన్సిల్ సభ్యులు అడిగిన ప్రతి సమస్యకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది.

ఈ సమావేశములో కమీషనర్ కె.శ్రీనివాసా రావు,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# సదాశివ నగర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**




వార్షిక తనిఖీల్లో భాగంగా సదాశివనగర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి సింధుశర్మ శుక్రవారం తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని,గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలని,రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బాగుందన్నారు.ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని జిల్లా ఎస్పి సింధుశర్మ సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. విధుల పరంగా, ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ని సంప్రదించవచ్చునని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని మరియు 100 డయల్ వస్తే తక్షణమే స్పందించాలని తెలిపారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు.

# ప్రభుత్వం బీడీ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీడీ కార్మికులకు 4వేల రూపాయలు జీవనభృతి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క కార్మికునికి కూడా జీవన భృతి కల్పించిన దాఖలాలు లేవని అలాగే ఉన్న భృతి ఆపి కార్మికులకు నానా ఇబ్బందులు పెడుతున్నారని ఐక్య బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సదానందం ఆరోపించారు. అలాగే ఏదైతే హామీ ఇచ్చారో హామీని వెంటనే కార్మికులకు అమలు చేయాలని ఇతర అంశాలు పెట్టి కార్మికుల జీవితాలతో చెలగాటమాడితే రాబోయే రోజుల్లో ఐక్య బీడీ వర్కర్స్ యూనియన్ ఏఐసిటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బీడీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని దీనికి కలెక్టర్ ఆర్డిఓ ఇక్కడున్నటువంటి సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్నిహెచ్చరించారు.

# సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు

బెల్లంపల్లి**(అఖండ భూమి)**



సింగరేణిల్ బదిలీ వర్కర్లకు తీపికబురు 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణకు ఆమోదం

వీరిలో 243 మంది మహిళలు

త్వరలోనే ఉత్తర్వుల జారీ

సీఅండ్ఎండి ఎన్.బలరామ్ వెల్లడించారు.

సింగరేణి భవన్,ఆగస్టు30,

సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు,ఉపరితల గనులు,విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్(పర్సనల్)కు ఆదేశాలు జారీ చేశారు.సెప్టెంబరు 1వ, తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు.ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థ లో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగ సంస్థ నియమిస్తోంది.ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది.అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది.

క్రమశిక్షణతో పనిచేయాలి.. సీఎండీ ఎన్.బలరామ్

సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నట్లు...ఈ నేపథ్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకిత భావం,క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ సూచించారు.ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని,కానీ సింగరేణిలో సేవచేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.జనరల్ మజ్దూర్లుగ క్రమ బద్ధీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,డ్యూటీలకు గైర్హాజరు కావొద్దని,సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కంపెనీ ఆధ్వర్యంలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని..అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.

కంపెనీ వ్యాప్తంగా కార్పోరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం-1ఏరియాలో 563 మంది,రామగుండం-2 ఏరియాలో 50 మంది, రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240 మంది,శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది,మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లిలో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నమన్నారు...

# బొగ్గు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం



**సింగరేణి గని కార్మిక సంఘం పిలుపు**

**సింగరేణి గని కార్మిక సంఘం**

**రాష్ట్ర నాయకులు: అంబాల మహేందర్**

బెల్లంపల్లి **(అఖండ భూమి)**

:సింగరేణి గనులను వేలం ప్రక్రియలో సింగరేణి కంపెనీ కూడా పాల్గొనుటకు నిర్ణయించుకొని జాతీయ కార్మిక సంఘాలతో28/8/24 తేదీన సింగరేణి భవన్ హైదరాబాదులో సమావేశం నిర్వహించి వేలంపాటలో సింగరేణి కంపెనీ పాల్గొంటుందని మీరందరూ సహకరించాలని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ జాతీయ కార్మిక సంఘాలతో చర్చించడం చాలా హాస్య స్పదంగా ఉంది.

ఎందుకంటే జాతీయ కార్మిక సంఘాలతో సహా అన్ని కార్మిక సంఘాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఒక ప్రక్క పోరాటాలు నిర్వహిస్తే దానిని నీరుగార్చడానికి వారితో సమావేశం ఏర్పాటు చేయడం ఎంతవరకు సరైందని కార్మిక వర్గం ప్రశ్నిస్తున్నది.దీనిలో భాగంగానే జాతీయ కార్మిక సంఘాలు సింగరేణి మేనేజ్ మెంట్ వైపలేక ?కార్మికుల వైప? రెండు రోజులు గడుస్తున్నప్పటికీ ఏమి స్పందించకుండా మౌనంగా ఉండడం దేనికి నిదర్శనం అనేది జాతీయ కార్మిక సంఘాలకు తెలియాలి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు లాభాలలో నడుస్తున్న కీలక రంగమైన బొగ్గు పరిశ్రమ ను 100% విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులకు తలుపులు తెరవడానికి ఆమోదించడం దుర్మార్గమైనచర్య గత యూపీఏ ప్రభుత్వం 243 బొగ్గు బ్లాక్ లను క్యాప్టివ్ మైన్స్ గా వేలం ద్వారా బడా పెట్టుబడిదారీ కంపెనీలకు అప్పగించినప్పుడు నీతులు వల్లించిన ఎన్ డి ఏ నేడు ఏకంగా నూటికి నూరు శాతం బొగ్గు రంగాన్ని విదేశీ,స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు తెగ నమ్మే కుట్రకు పాల్పడుతున్నది.కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ దీనికి కార్మిక సంక్షేమానికే ఇదంతా చేస్తున్నామని బుకాయిస్తున్నారు.మరొకవైపు సింగరేణిలో కాంట్రాక్టీకరణ అమలు జరుగుతున్నది ఇప్పటికే 60% పైగా సుమారు 30వేల మంది కాంట్రాక్టు కార్మికులు సింగరేణి పనులు చేస్తున్నారనేది వాస్తవం.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఇలాంటి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే ఏకైక మార్గమని సింగరేణి గని కార్మిక సంఘం పిలుపునిస్తున్నది.

సింగరేణిలో నేడు ఏర్పడిన సమస్యలన్నీ దేశంలో అడ్డు, అదుపు లేకుండా సాగుతున్న కేంద్ర నిరంకుశత్వం ఫలితమే. అధికారాలన్నీ కేంద్రం చేతిలో ఉన్న నిరంకుశ వ్యవస్థ ఫలితమే.కేంద్రం అధికారాలన్నిటిని తన చేతిలో కేంద్రీకరింప చేసుకొని రాష్ట్రాల అధికారాలను నామమాత్రంగా మార్చి వేస్తున్నది.ఇది కార్మిక వర్గ వ్యతిరేక చర్య గాక ఆయా రాష్ట్రాల ప్రజలు జాతీయ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు లాంటిది.కేంద్ర నిరంకుశ అధికారాలను రద్దుచేసి ఆయా రాష్ట్రాల వనరులపై సంపూర్ణ యజమాన్యం అధికారం ఆ రాష్ట్రాలకే ఉండాలని కార్మిక వర్గం డిమాండ్ చేయాలి.

సింగరేణి ప్రభుత్వ బొగ్గు గనుల సంస్థ.ఇందులో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం,కేంద్ర ప్రభుత్వానికి 49% శాతం ఈక్విటీ వాటా ఉంది అయితే కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తున్న బొగ్గు గనుల జాబితాలో సింగరేణి ఏరియాలో ఉన్న శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను చేర్చారు మైన్స్ అండ్ మినరల్ డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్ (ఎం ఎం డి ఆర్) చట్టంలో ఉన్న సెక్షన్ 11 ఏ/17(ఏ)(2)ప్రకారం ఈ గనిని వేలం వేస్తే గనుల జాబితా నుంచి తొలగించాలి సింగరేణి ఏరియాలో ఉన్న ఈ గనిని సింగరేణి కేటాయించాలి అదేవిధంగా గోదావరి లోయ ప్రాంతంలోని బొగ్గు నిల్వలా క్షేత్రంగా సింగరేణి గుర్తించిన ప్రాంతంలో ఉన్న కోయగూడెం బ్లాక్ 3,సత్తుపల్లి బ్లాక్ 3, గనులను కూడా ఇదే చట్ట ప్రకారం సింగరేణికి కేటాయించాలి.రాష్ట్రంలోని విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ఈ గనులను కేటాయించాలని సింగరేణి గని కార్మిక సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు...

# పేదల కోసం పుట్టినది టీడీపీ

**జగన్మోహన్ రెడ్డి పాలనా కాలంలో రాష్ట్రం 20 సంవత్సరాలు ఆర్థికంగా వెనక్కి పోయిందని ఆ లోటు మళ్లీ తీర్చవలసిన బాధ్యత టిడిపి ప్రభుత్వం పై ఉంది**

## రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఏసుదాసు వెల్లడి

కాకినాడ- **(అఖండ భూమి)**

1983లో రాష్ట్రంలో ఉన్న బీద, బలహీన, బడుగు వర్గాల కోసం స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని రాష్ట్ర టిడిపి కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు తెలిపారు.శుక్రవారం ఉదయం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ముచ్చటిస్తూ పై వ్యాఖ్యలు చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఓ నిర్మాణాత్మకైనా, నిర్ణయాత్మకమైన పార్టీగా అభివృద్ధి చెందినది దాస్ తెలిపారు. గత 43 సంవత్సరాలుగా పార్టీ అనేక కష్ట సమయాలు దాటుకుని ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు.ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అంటూ స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించబడిన తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన నిలబడుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రాన్నిఅభివృద్ధి పదములో నడిపిస్తూ ముందుకు వెళుతోంది అని తెలిపారు.స్వర్గీయ ఎన్టీఆర్ పేదవాడి కోసం కిలో రెండు రూపాయలు బియ్యము, పక్కా ఇల్లు నిర్మాణము, జనతా వస్త్రాలు పంపిణీ సంక్షేమ పథకాలు చేపట్టారని గుర్తు చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్ర అభివృద్ధికి విజన్ 2020 పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో మన్ననలు పొందారని దాస్ తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలక పార్టీ చేస్తున్న తప్పులకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల తరపున అండగా నిలిచిన పార్టీ టిడిపి అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిరంతరము భీద, బలహీన, బడుగు వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని దాసు స్పష్టం చేశారు. గతంలో స్వర్గీయ ఎన్టీఆర్ పెట్టిన పథకాలతో పాటు అన్నా క్యాంటీన్లు, విద్య, వైద్య ఆరోగ్యం, వంటి సంక్షేమ పథకాలు, పక్కా రోడ్లు, తాగునీరు, సాగునీరు, పరిశ్రమలు ఏర్పాటు వంటి అనేక విషయాలు పట్ల అధిక ప్రాధాన్యత



ఇస్తున్నారని ఏసుదాస్ తెలిపారు. ఐటీ రంగాన్ని దేశములో సముచ్ఛిత స్థానం కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనా కాలంలో రాష్ట్రం 20 సంవత్సరాలు ఆర్థికంగా వెనక్కి పోయిందని ఆ లోటు మళ్లీ తీర్చవలసిన బాధ్యత టిడిపి ప్రభుత్వం పై ఉన్నదని ఏసుదాసు స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.



అనపర్తి - **(అఖండ భూమి)**

అనపర్తి నియోజకవర్గం అనపర్తిలో శ్రీ రామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో మరియు అనపర్తి సావరం లలో మిషన్ హరితాంధ్రప్రదేశ్ "వన మనం" కార్యక్రమాన్ని ప్రారంభించి ఎన్ డి ఏ నాయకులు,అధికారులతో కలిసి మొక్కలు నాటిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

# గణపతిఉత్సవాలు నిమజ్జనం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ అమలుచేయాలి

కాకినాడ **(అఖండ భూమి)**

కాకినాడ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 7నుండి మొదలయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాలు 16న నిర్వహించే నిమజ్జన ఉత్సవం నిర్వహణలపై

ప్రభుత్వ శాఖల సమన్వయంతో యాక్షన్ ప్లాన్ చేపట్టాలని నగర గణేశ ఉత్సవ సమితి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు మెమోరాండం అందజే సింది. వినాయక సాగర్ లో 3అడుగుల విగ్రహాల నిమజ్జనం ఏర్పాటు తో బాటుగా వన్ టౌన్ జెట్టి ఛాంబర్ ఆఫ్ కామర్స్ జెట్టి చొల్లంగి చిన్న కాశీ రేవు రూరల్ సూర్యారా వు పేట సముద్ర తీరం వద్ద నిమజ్జనం నిర్వహ ణలకు ఏర్పాటు చేయా లని కోరారు. బ్రహ్మం గారి మఠం వద్ద పిండా లు కలిపే శ్రాద్ధ కర్మల ప్రదేశంలో గణపతి విగ్రహాల నిమజ్జనం మంచిది కాదని తెలిపారు. వన్ టౌన్ జెట్టి వద్ద మల మూత్రా లు కలిసే ప్రాంగణం కనుక మినహా యించా లన్నారు. జిల్లాలోని పిఠాపురం పెద్దాపురం సామర్లకోట అన్నవరం తుని ప్రత్తిపాడు జగ్గం పేట మున్నగు పట్టణా లు గ్రామాల్లో స్థానిక ఎమ్మార్వో అధ్యక్షతన పదాధికారులతో సమా వేశాలు నిర్వహించాలని తెలియజేసారు. సింగిల్ విండో విధానంలో ఉత్స వ నిర్వాహకులు పోలీ సు స్టేషన్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సిబ్బంది సమాచార సేకరణతో తోడ్పాటు ఇవ్వాలన్నారు. సాధారణ పందిళ్ళకు ఇండ్లు షాపుల నుండి కరెంటు సరఫరా పొందే అవకాశాలు కొనసాగిం చాలన్నారు.